నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): టీజీఎస్‌పీడీసీఎల్ వసంతనగర్ సెక్షన్ పరిధిలో చెట్లకొమ్మల తొలగింపు కోసం శనివారం పలు ప్రాంతాల్లో కరెంట్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏఈ వాణి ఓ ప్రకటనలో తెలిపారు. వసంత నగర్, భగత్‌సింగ్‌నగర్ ఫేజ్-2, శ్రీసాయినగర్, సర్దార్‌పటేల్‌నగర్, హైదర్‌నగర్ మెయిన్ రోడ్డు ప్రాంతంలో ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా ఉండదని పేర్కొన్నారు.

వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు



అధికారులతో కలిసి రోడ్లపై నీరు నిలవకుండా చర్యలు తీసుకుంటున్న కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు

హైదర్‌నగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హైదర్‌నగర్ నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్‌లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్ టీంతో కలిసి ఆయన వరద నీరు రోడ్లపై నిలవకుండా తీసుకోవాల్సిన చర్యలపై, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షం పడినప్పుడు ఇబ్బందులు తలెత్తితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం, ఎస్ఎఫ్ఏ ప్రవీణ్, మార్షల్ శ్రవణ్, సూపర్‌వైజర్లు గురు, నరేంద్ర, పృథ్వీరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతాం

● కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు తరగతి గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని, అదనంగా రెండు గదులు నిర్మించేందుకు అవకాశం ఉందని, అక్కడ ఉన్న బండరాయిని తొలగించి నిర్మాణం చేపట్టాలని కోరారు. త్వరలోనే నూతన గదుల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో స్థానికులు సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, గోపాల్, సిద్దయ్య, రవి, లింగం, ఎస్ఆర్‌పీ నాయక్, జీహెచ్ఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.



రోడ్డుపై నిలిచిన నీటిలో వెళ్తున్న వాహనాలు



గొడుగులు వేసుకుని బస్సుల కోసం ఎదురుచూస్తున్న ప్రయాణికులు

భారీ వర్షం.. ట్రాఫిక్ ఇక్కట్లు



శేషాద్రినగర్‌లో రోడ్లపై ఉధృతంగా ప్రవహిస్తున్న వరద నీరు

కూకట్‌పల్లి, జూలై 18(ఆంధ్రజ్యోతి): శుక్రవారం కురిసిన వర్షంతో కూకట్‌పల్లి పరిధిలోని రోడ్లు జలమయమయ్యాయి. శేషాద్రినగర్, ఏవీబీపురం, ప్రశాంత్‌నగర్, శాంతినగర్, మైత్రినగర్, విజ్ఞాన్‌పురి కాలనీ, సాయిబాబానగర్, ప్రకాశ్‌నగర్.. శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని దీనబంధుకాలనీ, పాపిరెడ్డినగర్, పాపయ్యనగర్, ఆస్‌బెస్టాస్‌కాలనీ, రామారావునగర్‌తో పాటు పలు కాలనీల రోడ్లు చెరువులను తలపించాయి. రోడ్లపై పెద్ద ఎత్తున నీరు నిలవడంతో వాహనదారులు ట్రాఫిక్‌లో చిక్కుకుని తీవ్ర ఇబ్బందులు పడ్డారు. జేఎన్‌టీయూ రోడ్డు, రైతుబజార్, వసంతనగర్, కేపీహెచ్‌బీ బస్టాపు పరిసర ప్రాంతాల్లో భారీగా వరదనీరు చేరింది. బస్సుల కోసం ప్రయాణికులు గొడుగులు వేసుకొని ఎదురుచూశారు.





పాపిరెడ్డినగర్‌లో రోడ్డుపై నిలిచిన నీరు

అభివృద్ధి పనులు ప్రారంభం

అల్లాపూర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్‌లో కార్పొరేటర్ సబీహ బేగం పలు అభివృద్ధి పనులను శుక్రవారం ప్రారంభించారు. మందుగా ఆమె గాయత్రి నగర్ ఇండోర్ స్టేడియంలో కార్యాలయం, క్రీడాకారులు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేక గది, బోరు బావి, వర్షాకాలంలో ఇండోర్ స్టేడియం పైకప్పు లీకేజీ కారణంగా షటిల్ కోర్టులో నీరు పడటం సమస్య మరమ్మతు పనులను ప్రారంభించారు. అనంతరం గాయత్రి నగర్ 60 ఫీట్ రోడ్డులో సెంటర్ మీడియన్ డివైడర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సహకారంతో అల్లాపూర్ డివిజన్‌ను అన్ని విధాలుగా అభివృద్ధి చేసుకునేందుకు అవకాశం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో వీరారెడ్డి, గాయత్రి నగర్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు వేముల కృష్ణారావు, లక్ష్మణ్, కాశీనాథ చారి, సంజీవ, జితేంద్ర, సూరిబాబు, రమణ, శ్రీనివాస్, విష్ణు, బాలస్వామి, భిక్షపతి, ప్రేమ్, రాములు పాల్గొన్నారు.



ఆలయం వద్ద ఆందోళన చేస్తున్న భక్తులు

ఆలయ స్థలం అమ్మకానికి పెట్టడంపై
భక్తుల అభ్యంతరం

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని కేపీహెచ్‌బీ రోడ్డు నంబర్-3లో లక్ష్మీగణపతి ఆలయం వద్ద శుక్రవారం ఉద్రిక్తత నెలకొంది. ఆలయ ప్రాంగణంలోని స్థలాన్ని హౌసింగ్ బోర్డు అధికారులు అమ్మకానికి పెట్టారన్న వార్తతో భక్తులు అక్కడికి భారీగా చేరుకున్నారు. అక్కడకు వచ్చిన నార్త్ డివిజన్ అధికారుల తీరుపై భక్తులతో పాటు బీఆర్ఎస్ నాయకులు అసహనం వ్యక్తం చేశారు. ఇటీవల అక్కడి స్థలంలో పూజా కార్యక్రమాలు, అన్న సమారాధన చేసుకుంటామంటే ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సరే అన్నారంటూ తాజాగా ఖాళీగా ఉన్న స్థలానికి ప్రహరీ నిర్మించి అమ్మకానికి అధికారులు చేస్తున్న ప్రయత్నాన్ని భక్తులు అడ్డుకున్నారు.

అక్కడికి వందలాది మంది చేరుకోవడంతో అక్కడ ఏం జరుగుతుందో కాసేపు ఎవ్వరికీ అర్థం కాలేదు. దీంతో ఆ మార్గంలో ట్రాఫిక్ స్తంభించింది. జై శ్రీరాం అంటూ భక్తులు నినాదాలు చేశారు.

కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు (కిలో, రూపాయల్లో) ఇలా ఉన్నాయి. టమోటా 27, వంకాయ 28, బెండకాయ 45, పచ్చి మిర్చి 65, బజ్జి మిర్చి 61, కాకరకాయ 35, బీరకాయ 38, క్యాబేజీ 15, బీన్స్ 65, క్యారెట్ 37, గోబి పువ్వు 30, దొండకాయ 28, చిక్కుడు కాయ 65, గోరు చిక్కుడు 45, బీట్‌రూట్ 27, క్యాప్సికం 70, ఆలుగడ్డ 24, కీర 18, దోసకాయ 15, సొరకాయ 20, పొట్లకాయ 23, కంద 40, ఉల్లిపొరక 35, ఉల్లిగడ్డ 24, మామిడి కాయ 15-20, అరటికాయ 10-12, చామగడ్డ 25, ముల్లంగి 6-8, చిలగడ దుంప 30, గుమ్మడికాయ 30, నిమ్మకాయలు 16-20, మునగ కాయలు 6-8, పచ్చిబఠాణి 40, బొప్పాయి 40, పుట్టగొడుగులు 40, ఎండు మిర్చి 160, అల్లం 80, వెల్లుల్లి 140, చింతపండు 160, పండు మిర్చి 80, ఉసిరి 100, కరివేపాకు 60, పర్వల్ రూ.60, పల్లికాయ 60, లోబా 23, ఆ కాకర కాయ 60. పైన పేర్కొన్న ధరలు ఈ రోజు ఉదయం 9.30 గంటల వరకు అందుబాటులో ఉంటాయి.

రోడ్డు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లిలో జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ మహిళ మృతి చెందింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఈ నెల 17న మధ్యాహ్నం ఒంటి గంట సమయంలో దాసరి లావణ్య(29) మూసాపేట్ నుంచి ప్రశాంత్‌నగర్ వైపు రోడ్డు దాటుతున్న సమయంలో క్రేన్ ఢీకొట్టింది. వెంటనే ఆమెను చికిత్స నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తీసుకెళ్లారు. చికిత్స పొందుతూ అదే రోజు మధ్యాహ్నం 3 గంటల సమయంలో చనిపోయింది. ప్రమాదానికి కారణమైన వాహనాన్ని స్వాధీనం చేసుకున్న పోలీసులు డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

హానర్ హోమ్స్‌లో మెషీన్ ఆపరేటర్ మృతి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి ఐడీఎల్ లేక్ మార్గంలో నిర్మిస్తున్న హానర్ హోమ్స్‌లో మెషీన్ ఆపరేటర్ మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మధ్యప్రదేశ్‌కు చెందిన యువరాజ్ పటేల్ (22) హానర్ హోమ్స్‌లో మెషీన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. గురువారం రాత్రి మెషీన్ ఆపరేట్ చేసే క్రమంలో ఒక్కసారిగా విరిగిపోవడంతో యువరాజ్ పటేల్ కిందపడిపోయాడు. దీంతో అతడు అక్కడికక్కడే మృతి చెందాడు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని గాంధీ మార్చురీకి తరలించారు. కాంట్రాక్టర్‌పై కేసు నమోదు చేసిన పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తుతెలియని వ్యక్తి మృతి

కేపీహెచ్‌బీకాలనీ, జూలై 18(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రామయ్యనగర్‌లో గుర్తుతెలియని వ్యక్తి మృతి చెందాడు. శుక్రవారం మధ్యాహ్నం 40-50 సంవత్సరాలు ఉన్న వ్యక్తి మృతదేహాన్ని కూకట్‌పల్లి పోలీసులు గుర్తించారు. పోస్టుమార్టం నిమిత్తం గాంధీ మార్చురీకి తరలించారు. మృతుడి వివరాలు తెలిస్తే 8712663149, 8712568115లో సంప్రదించాలని పోలీసులు కోరారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం

● ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన రవాణా, వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ జాతీయ రహదారి (65) నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న రోడ్డును గురువారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకుడు రఘునాథ్‌రెడ్డి, ఏసీపీ నాగిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో ప్రజలు కోరుకుంటున్న విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర పనుల నిమిత్తం వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా ఈ నియోజవకర్గంలో ఐటీ కారిడార్ ఉండడంతో రాకపోకలకు సమస్యలు ఉండకూడదని సీఎం రేవంత్ రెడ్డి రూ.1650 కోట్లు కేటాయించినట్లు తెలిపారు. ఆ నిధులతో ఫ్లైఓవర్లు...



విద్యార్థులకు దోమల నివారణపై అవగాహన కల్పిస్తున్న ఉపకమిషనర్ ప్రశాంతి

దోమల నివారణపై విద్యార్థులకు అవగాహన

గచ్చిబౌలి, జూలై 18(ఆంధ్రజ్యోతి): వర్షాకాలం నేపథ్యంలో ప్రతి ఒక్కరూ దోమల విషయంలో అప్రమత్తంగా ఉండాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని శేరిలింగంపల్లి ఉప కమిషనర్ ప్రశాంతి సూచించారు. శుక్రవారం సర్కిల్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు దోమలు-వాటి నివారణ, వర్షాకాలంలో వ్యాప్తిచెందే సీజన్ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన కల్పించారు. గచ్చిబౌలి వడ్డెరబస్తీ ఉన్నత పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రజలు తమ పరిసరాల్లో వర్షపు నీరు నిలువ ఉండకుండా చూసుకోవాలని, ముఖ్యంగా దోమలకు ఆవాసాలుగా ఉన్న ప్రాంతాలను గుర్తించి శుభ్రం చేసుకోవాలని సూచించారు. ప్రతి శుక్రవారం డ్రై డేగా పాటించాలన్నారు. వీధి కుక్కల పట్ల జాగ్రత్తగా ఉండాలని, కుక్కలు ఎదురుపడినప్పుడు పరిగెత్తకూడదని, పెద్దల సహకారం తీసుకోవాలని వివరించారు. లింగంపల్లి విద్యానికేతన్, రాయదుర్గం ఉన్నత పాఠశాలల్లోనూ అధికారులు దోమల నివారణపై అవగాహన కల్పించారు.



అధికారులతో కలిసి పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు లేకుండా చర్యలు

హైదర్‌నగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు అందుబాటులో వారి సమస్యలు పరిష్కరిస్తున్నామని కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం హైదర్‌నగర్ నిజాంపేట్ రోడ్ హైటెన్షన్ లైన్‌లో జీహెచ్ఎంసీ ఇంజనీరింగ్, డిజాస్టర్ రెస్పాన్స్ టీంతో కలిసి ఆయన వరద నీరు రోడ్లపై నిలవకుండా తీసువాల్సిన చర్యలపై, ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. సిబ్బంది చేస్తున్న పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ.. వర్షాకాలంలో ప్రజలు ఇబ్బందులు పడకుండా చర్యలు తీసుకుంటామన్నారు. వర్షం పడినప్పుడు ఇబ్బందులు తలెత్తితే వెంటనే తనకు సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ మహదేవ్, హైడ్రా టీం, ఎస్ఎఫ్ఏ ప్రవీణ్, మార్షల్ శ్రవణ్, సూపర్‌వైజర్లు గురు, నరేంద్ర, పృథ్వీరాజ్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

చెత్త నిర్వహణపై అవగాహన ర్యాలీ

గచ్చిబౌలి, జూలై 18(ఆంధ్రజ్యోతి): చెత్త సేకరణలో తమ సిబ్బందికి వ్యాపారులు సహకరించాలని శేరిలింగంపల్లి సర్కిల్ ప్రజా వైద్యాధికారి శ్రీకాంత్‌రెడ్డి కోరారు. కొండాపూర్, మాదాపూర్‌లలో పారిధ్య అధికారులు, సిబ్బంది చెత్త సేకరణ విషయంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ.. వ్యాపారులు దుకాణాల్లోని చెత్తను ఇష్టానుసారం రోడ్లపై వేస్తున్నారని, ఇకనుంచి అలా వేయొద్దని సూచించారు. ప్రతి వ్యాపారి తమ దుకాణాల వద్ద చెత్త బుట్టలను ఏర్పాటు చేసుకొని జీహెచ్ఎంసీ కార్మికులకు ఇవ్వాలని కోరారు.



ర్యాలీ నిర్వహిస్తున్న పారిశుధ్య అధికారులు



చందానగర్ జాతీయ రహదారిలో వర్షం నీరు



గచ్చిబౌలిలో స్తంభించిన ట్రాఫిక్

దంచికొట్టిన వాన.. జలమయమైన రోడ్లు

చందానగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గంలో శుక్రవారం వాన దంచికొట్టింది. దీంతో లోతట్టు ప్రాంతాల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. పాఠశాలలు, కళాశాలలు, కార్యాలయాల నుంచి ఇంటికి వచ్చే సమయంలో భారీ వర్షం కురవడంతో ట్రాఫిక్ స్తంభించింది. దీంతో 10 నిమిషాల ప్రయాణానికి గంట వరకు సమయం పట్టింది. చందానగర్, మియాపూర్ ఆల్విన్‌కాలనీ, హఫీజ్‌పేట్ ప్రధాన కూడళ్లలో వరదనీరు నిలవడంతో ట్రాఫిక్ జామ్ అయింది.



మాదాపూర్‌లో రహదారిపై నిలిచిన వరద నీరు



లింగంపల్లి బస్టాప్‌లో వరదనీరు

రాయదుర్గం, జూలై 18(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి, రాయదుర్గం, బయోడైవర్సిటీ, నానక్‌రాంగూడ, ఫైనాన్షిల్ డిస్ట్రిక్ట్, డీఎల్ఎఫ్, ఖాజాగూడ వంటి ప్రాంతాల్లో వాన దంచికొట్టడంతో రోడ్లపై మోకాళ్ల లోతు మేర వరదనీరు చేరింది. దీంతో తీవ్ర ట్రాఫిక్‌జాం కావడంతో ఒక దశలో ట్రాఫిక్ పోలీసులు, జీహెచ్ఎంసీ మాన్‌సూన్‌టీంలు సైతం చేసేది ఏమీలేక చేతులెత్తేశారు.

ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పిస్తాం

- ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

చందానగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రజలకు మెరుగైన రవాణా, వసతుల కల్పనకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ అన్నారు. చందానగర్ జాతీయ రహదారి (65) నుంచి అమీన్‌పూర్ కమాన్ వరకు రూ.45 కోట్ల అంచనా వ్యయంతో చేపడుతున్న రోడ్డును గురువారం మియాపూర్ కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్, సీనియర్ నాయకడుఉ రఘునాథ్‌రెడ్డి, ఏసీపీ నాగిరెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. శేరిలింగంపల్లిలో ప్రజలు కోరుకుంటున్న విధంగా అభివృద్ధి పనులు చేస్తున్నామని, దేశంలోని వివిధ ప్రాంతాలకు చెందిన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్లు, ఇతర పనుల నిమిత్తం వచ్చి ఇక్కడ నివాసం ఉంటున్నవారికి ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా వసతులు ఏర్పాటు చేయాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ముఖ్యంగా ఈ నియోజవకర్గంలో ఐటీ కారిడార్ ఉండడంతో రాకపోకలకు సమస్యలు ఉండకూడదని రూ.1650 కోట్లతో ఫైవంతెనలు. అండర్ పాస్‌లు, లింక్‌రోడ్లు నిర్మింస్తున్నామన్నారు. చందానగర్ నుంచి ఓఆర్ఆర్‌కు కనెక్టివిటీ ఉంటే పలు కాలనీల వాసులకు మెరుగైన రవాణా సౌకర్యం అందుబాటులోకి వస్తుందన్నారు. అందులో భాగంగానే శ్రీదేవి థియేటర్ రోడ్డును 150 అడుగుల వెడల్పుతో నిర్మించనున్నట్లు తెలిపారు.



శ్రీదేవి థియేటర్ రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతాం

- కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్

హైదర్‌నగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ బడులను తీర్చిదిద్దుతామని కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన ఆల్విన్‌కాలనీ డివిజన్ శంషిగూడలోని ప్రభుత్వ పాఠశాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన విద్యార్థులు, ఉపాధ్యాయులతో మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులు తరగతి గదులు సరిపోక ఇబ్బందులు పడుతున్నారని, అదనంగా రెండు గదులు నిర్మించేందుకు అవకాశం ఉందని, అక్కడ ఉన్న బండరాయిని తొలగించి నిర్మాణం చేపట్టాలని కోరారు. త్వరలోనే నూతన గదుల నిర్మాణం ప్రారంభమయ్యేలా చూస్తామని ఆయన హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సమ్మారెడ్డి, శివరాజ్‌గౌడ్, గోపాల్, సిద్దయ్య, రవి, లింగం, ఎస్ఆర్‌పీ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



పాఠశాల పరిసరాలను పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్ తదితరులు

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

రాయదుర్గం, జూలై 18(ఆంధ్రజ్యోతి): కోమరంభీం విద్యుత్ ఫీడర్ పరిధిలో మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 10.30 నుంచి 11 గంటల వరకు అంబిక సూపర్‌మార్కెట్, పెద్దమ్మతల్లి ఆలయం, బీఎన్ చౌరస్తా, వెంకటేశ్వరస్వామి ఆలయం ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదని అధికారులు తెలిపారు. ప్రశాంతిహిల్స్ ఫీడర్ పరిధిలో ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు ప్రశాంతిహిల్స్, ఎంజేఆర్ దాబా, టీఎన్‌జీఓ కాలనీలో విద్యుత్ ఉండదు.

- ఉదయం 9.30 నుంచి 10 గంటల వరకు మంజీర డైమండ్ టవర్స్ ఫీడర్ పరిధిలోని జర్నలిస్టుల కాలనీ, ఫైర్‌స్టేషన్‌లో.. సాయంత్రం 4.30 నుంచి 5 గంటల వరకు రాయదుర్గం, మధురానగర్.. 10.30 నుంచి 11 గంటల వరు ఖాజాగూడ గ్రామం, ఏసీ అట్లాంటిక్ అపార్ట్‌మెంట్స్, వీకర్‌సెక్షన్‌కాలనీ, ఖాజాగూడ మెయిన్‌రోడ్, ఓక్రిడ్జి స్కూల్ ప్రాంతాల్లో విద్యుత్ ఉండదు.



ఎమ్మెల్యే గాంధీతో కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు, అసోసియేషన్ సభ్యులు

ఎమ్మెల్యేను కలిసిన జలవాయువిహార్ కాలనీ అసోసియేషన్ సభ్యులు

హైదర్‌నగర్, జూలై 18(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ జలవాయు విహార్ కాలనీ రెసిడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్‌కు నూతనంగా ఎన్నికైన సభ్యులు కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావుతో కలిసి శుక్రవారం వివేకానందనగర్‌లో ఎమ్మెల్యే గాంధీని కలిశారు. ఈ సందర్భంగా వారిని ఎమ్మెల్యే శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అందరూ కలిసికట్టుగా పనిచేసి కాలనీని అభివృద్ధి చేసుకోవాలని, అందుకు అవసరమైన సహకారం అందిస్తానన్నారు. కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షుడు ఆంజనేయరాజు, సెక్రటరీ వీపీ రావు, ట్రెజరర్ రామరాజు, కమిటీ మెంబర్లు వెంకటేశం, కాలనీ వాసులు కృష్ణంరాజు, రామకృష్ణరాజు, ప్రభాకర్, కిరణ్‌కుమార్ రాజు, గోపిచంద్ తదితరులు పాల్గొన్నారు.

పాత ఎలక్ట్రానిక్ వస్తువుల సేకరణకు స్పెషల్ డ్రైవ్

గచ్చిబౌలి, జూలై 18(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి సర్కిల్ పరిధిలో శనివారం పాత ఎలక్ట్రానిక్ వస్తువుల సేకరణ కోసం స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఉపకమిషనర్ ప్రశాంతి ఓ ప్రకటనలో తెలిపారు. కొండాపూర్, శేరిలింగంపల్లి, గచ్చిబౌలి డివిజన్ల పరిధిలో పారిశుధ్య కార్మికులు, అధికారులు వాహనాలతో అన్ని కాలనీలు, బస్తీల్లో ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహిస్తారన్నారు. ప్రజలు తమ ఇళ్లలో ఉన్న పాత ఎలక్ట్రానిక్ వస్తువులు టీవీ, ఫ్రిజ్ వంటివి సిబ్బందికి ఇవ్వాలన్నారు. జీహెచ్ఎంసీ కమిషనర్ కర్ణన్, జడ్‌సీ హేమంత్ ఆదేశాల మేరకు ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా ఉండని ప్రాంతాలు

గాజులరామారం, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : గాజులరామారం విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని ఈ కింది ప్రాంతాల్లో శనివారం విద్యుత్ ఉండదని ఏఈ చైతన్యభార్గవ్ తెలిపారు. ఉదయం 10 నుంచి ఒంటిగంట వరకు ఉషాముళ్లపూడి సొసైటీ,ఎండమూరి లేఅవుట్, మహదేవపురం, మధ్యాహ్నం 3 నుంచి సాయంత్రం 4 గంటల వరకు షిర్డీహిల్స్ కైలాష్ హిల్స్, ప్రాగాటూల్స్, నందిని హిల్స్, తిరుమల హిల్స్ పీఎస్ఆర్ ఎంపైర్ వెంచర్‌లలో విద్యుత్ ఉండదని వెల్లడించారు.

బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడికి ఘన స్వాగతం

దుండిగల్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్రజాసమస్యలను తెలుసుకునేందుకు మెదక్‌జిల్లా పర్యటనకు వెళ్తున్న బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.రామచందర్ రావుకు ఆ పార్టీ శ్రేణులు గండిమైసమ్మ చౌరస్తాలోఘన స్వాగతం పలికాయి. ఈ సందర్భంగా బీజేపీ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు మల్లారెడ్డి, దుండిగల్ మున్సిపల్ అధ్యక్షుడు పీసరి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో రామచందర్ రావుకు శాలువాలు కప్పి సత్కరించారు


రామచందర్ రావును శాలువాలతో సత్కరిస్తున్న బీజేపీ నాయకులు


ఎంపీ ఈటలకు వినతిపత్రం అందజేస్తున్న కాలనీవాసులు, బీజేపీ నేతలు

'కమ్యూనిటీ హాల్‌కు నిధులు కేటాయించండి'

షాపూర్‌నగర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): సంజయ్‌గాంధీనగర్‌లో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నిధులు కేటాయించాలని కాలనీవాసులు మల్కాజిగిరి ఎంపీ ఈటల రాజేందర్‌ను కోరారు. సూరారం డివిజన్ బీజేపీ అధ్యక్షుడు కేశవ్ యాదవ్ ఆధ్వర్యంలో సంజయ్‌గాంధీనగర్ వాసులు ఎంపీని శుక్రవారం ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు బక్క శంకర్‌రెడ్డి, లక్ష్మీ నారాయణ, భద్రప్ప, తదితరులు పాల్గొన్నారు.


కైసర్‌నగర్‌లో పర్యటిస్తున్న మాజీ ఎమ్మెల్యే శ్రీశైలంగౌడ్ తదితరులు

ప్రజాపాలనలో సంక్షేమానికి పెద్దపీట: కూన

గాజులరామారం , జూలై 18 (ఆంధ్రజ్యోతి): ప్రజా సంక్షేమానికి పెద్దపీట వేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతోందని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్ అన్నారు. శుక్రవారం ఆయన గాజుల రామారం డివిజన్‌లోని కైసర్‌నగర్‌లో అధికారులతో కలిసి పర్యటించారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు మసీద్ - ఈ - రెహ్మానియా నుంచి గణేశ్ కట్ట రోడ్డు వరకు సీసీ రోడ్డు వేసేందుకు రూ.54 లక్షలు మంజూరు చేయించామని, ఈ నేపథ్యంలోనే కాలనీలో పర్యటిస్తున్నామని తెలిపారు. రానున్న రోజుల్లో కాలనీని మరింత అభివృద్ధి చేస్తామన్నారు. కార్యక్రమంలో మహ్మద్ తౌసిఫ్ అహ్మద్, మహ్మద్ దావూద్, అబ్దుల్ జమీల్, రాములు, జబ్బర్, నర్సాగౌడ్, భవాని పాల్గొన్నారు.

దంచికొట్టిన వాన

● వరద గోదారిలా రహదారులు ● రాకపోకలకు జనం అవస్థలు


చింతల్ కేఎంజీ గార్డెన్స్ రోడ్డులో నిలిచిన నీటితో ఇబ్బందులు పడుతున్న వాహనదారులు


చెరువును తలపిస్తున్న పద్మానగర్ ప్రధాన రోడ్డు


వరద నీటిలో పడిపోతామనే భయంతో ఒకరినొకరు పట్టుకుని వెళ్తున్న విద్యార్థులు

దుండిగల్/కుత్బుల్లాపూర్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో శుక్రవారం మధ్యాహ్నం వర్షం దంచికొట్టింది. సుమారు గంటకు పైగా కురిసిన భారీ వర్షానికి అంతర్గత రహదారులు చెరువులను తలపించాయి. వర్షం నీరు డ్రైనేజీల్లోకి చేరడంతో మ్యాన్‌హోళ్ల నుంచి మురుగునీరు పొంగి పొర్లడంతో బస్తీలు, కాలనీల్లో తీవ్ర దుర్గంధం నెలకొంది. పాఠశాలలు విడిచి పెట్టిన సమయంలోనే వర్షం రావడంతో విద్యార్థులు ఇంటికి వెళ్లేందుకు నానా అవస్థలు పడ్డారు.. తల్లిదండ్రులు పిల్లలను ఇంటికి తీసుకెళ్లేందుకు పడిన ఇబ్బందులు వర్ణనాతీతం.ఒకప్పుడు వర్షం వస్తుందంటే కుత్బుల్లాపూర్‌లోని పలు లోతట్టు ప్రాంతాల ప్రజలు భయాందోళనకు గురయ్యే వారు. కానీ, ప్రస్తుతం వరద కాలువలు కట్టించడంతో వరదముంపు సమస్య తగ్గిందని స్థానికులు చెప్పారు. దుండిగల్ మున్సిపాలిటీలోని గండిమైసమ్మ నుంచి మేడ్చల్ రోడ్డులోని మిర్చి కంపెనీ వద్ద చెట్టు రోడ్డుపై కూలడంతో వాహనదారులు తీవ్ర అవస్థలను ఎదుర్కొన్నారు. నిజాంపేట కార్పొరేషన్ 21వ డివిజన్ సాయినగర్‌లో పలు ఇళ్లలోకి వరద నీరు చేరింది. వీధులన్నీ జలమయమయ్యాయి.


సంజీవయ్యనగర్‌లో..


శ్రీనివాస్‌నగర్‌లో వరద ప్రవాహం


ప్రగతినగర్‌లో..

శాకాంబరిగా దుర్గామాత

ఆషాఢ మాసం సందర్భంగా జీడిమెట్ల డివిజన్ రుక్మిణి ఎస్టేట్స్‌లోని మూడు గుళ్ల ఆలయంలోని దుర్గామాత శుక్రవారం శాకాంబరిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారికి పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ఆలయ ప్రాంగణంలో కూరగాయల అలంకరణ భక్తులను విశేషంగా ఆకట్టుకుంది.


-(పేట్‌బషీరాబాద్,ఆంధ్రజ్యోతి)

దోమలపై విద్యార్థులకు అవగాహన

పేట్‌బషీరాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి): ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలని విద్యార్థులకు ఎంటమాలజిస్ట్ సూపర్‌వైజర్ ఎండీ అబ్దుల్ రజాక్ సూచించారు. రంగారెడ్డినగర్ డివిజన్‌లోని గాంధీనగర్ జిల్లా పరిషత్ హైస్కూల్‌లోని విద్యార్థులకు దోమల వృద్ధి , వాటి వల్ల కలిగి అనారోగ్య సమస్యలపై అవగాహన కలిగించారు. దోమల నివారణకు ఎలాంటి చర్యలు తీసుకోవాలనేది వివరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతో పాటు ఉపాధ్యాయులు పాలొన్నారు.

మున్సిపాలిటీ నిధులను ప్రత్యేక నిధులుగా చెప్పుకోవడం విడ్డూరం

● కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ శ్రీశైలంయాదవ్

పేట్‌బషీరాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : మున్సిపాలిటీ నిధులను కాంగ్రెస్ నాయకులు ప్రత్యేక నిధులుగా చెప్పుకోవడం విడ్డూరంగా ఉందని కొంపల్లి మున్సిపాలిటీ మాజీ చైర్మన్ సన్న శ్రీశైలంయాదవ్ అన్నారు. కొంపల్లిలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఆయన శుక్రవారం విలేకరులతో మాట్లాడుతూ, తమ రాజకీయ భవిష్యత్తును కాపాడుకునేందుకు ఎమ్మెల్యే కేపీ వివేకానంద్‌పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే కుత్బుల్లాపూర్ ప్రజలు నమ్మరని అన్నారు. ప్రజలు వివిధ పన్నుల రూపంలో మున్సిపాలిటీకి చెల్లించిన నిధులతో అభివృద్ధి పనులు చేపడుతూ, ప్రభుత్వం నుంచి ప్రత్యేక నిధులు మంజూరు చేయించామని కాంగ్రెస్ నాయకులు గొప్పగా చెప్పుకుంటున్నారని విమర్శించారు. తమ నాయకుడు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్ గత 11 ఏళ్ల కాలంలో కోట్లాది రూపాయల నిధులతో కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాలను అభివృద్ధి చేశారని అన్నారు. మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగిసే నాటికి రిజిస్ట్రేషన్ల ద్వారా వచ్చిన నిధులే రూ.35 కోట్లని, కొత్తగా మీరు తెచ్చిన నిధులేమిటని కాంగ్రెస్ నాయకులను సన్న శ్రీశైలంయాదవ్ ప్రశ్నించారు. సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ చింతల దేవేందర్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ మధుసూదన్ యాదవ్, మాజీ వార్డు సభ్యులు గిరి యాదవ్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

బోనాల పండక్కి కూతురి ఇంటికి వెళ్తూ .. రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి


రేణుక (ఫైల్)

నిజాంపేట, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : బోనాల పండుగకు కుమార్తె ఇంటికి బయలుదేరిన ఓ మహిళను రోడ్డు ప్రమాదం రూపంలో మృత్యువు కబళించింది. బాచుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం ఈ విషాద ఘటన జరిగింది. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. మెదక్ జిల్లా రామాయంపేట మండలంలోని నిజాంపేటకు చెందిన రేణుక(43) బాచుపల్లిలో ఉండే తన కూతురు ఇంట్లో ఆదివారం జరిగే బోనాల పండుగలో పాల్గొనేందుకు శుక్రవారం తమ ఇంటి నుంచి బయలుదేరింది. మార్గం మధ్యలో బాచుపల్లిలోని వీఎన్ఆర్ కళాశాల ప్రాంతంలో రోడ్డు దాటుతుండగా బైక్ ఢీకొట్టడంతో కింద పడిపోయింది. అదే సమయంలో వేగంగా దూసుకొచ్చిన కారు ఆమె పైనుంచి వెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందింది. బాచుపల్లి పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆసుపత్రికి తరలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

కారు డ్రైవర్ అదృశ్యం


వంశీకిషోర్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : కారు డ్రైవర్ అదృశ్యమైన ఘటన పేట్‌బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. అడ్మిన్ ఎస్ఐ మహేశ్వర్‌రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... చింతల్ పద్మానగర్ ఫేజ్-2కు చెందిన శ్రీనివాస్‌రెడ్డి కుమారుడు పెండ్లి వంశీకిషోర్ రెడ్డి(25) కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. ఈనెల 15వ తేదీ ఉదయం 9 గంటలకు బయటకు వెళ్లొస్తానని ఇంట్లో వారికి చెప్పి వెళ్లి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు అతడి కోసం బంధు, మిత్రులను వాకబు చేసినా ఫలితం లేదు. దీంతో వంశీకిషోర్ రెడ్డి తండ్రి శుక్రవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేయగా మిస్సింగ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యం

పేట్ బషీరాబాద్, జూలై 18 (ఆంధ్రజ్యోతి) : గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైన ఘటన పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం... గుండ్లపోచంపల్లిలోని కేవీరెడ్డినగర్ ముందు నిర్మిస్తున్న నూతన ఫ్లైఓవర్‌పై 40 నుంచి 45 సంవత్సరాల వయసు గల గుర్తు తెలియని వ్యక్తి మృతి చెంది ఉన్నాడని స్థానికులు పోలీసులకు శుక్రవారం సమాచారం అందించారు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతుడి గురించి స్థానికంగా ఆరా తీయగా ఎవ్వరూ అతడిని గుర్తించలేదు. దీంతో గుర్తు తెలియని వ్యక్తి మృతిగా కేసునమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం గాంధీ ఆస్పత్రికి తరలించారు. మృతుడు 5.6 అడుగుల ఎత్తు ఉన్నాడని, నేవీ బ్లూకలర్ అండర్ వేర్ మాత్రమే ధరించి ఉన్నాడని పోలీసులు తెలిపారు. ఎవరికైనా మృతుడి గురించి సమాచారం తెలిస్తే నం 8712568203కు ఫోన్ చేసి సమాచారం ఇవ్వాలని పోలీసులు కోరారు.

అందమైన చేతి రాతతో ఆత్మవిశ్వాసం పెంపు

జీడిమెట్ల, జూలై 18 (ఆంధ్రజ్యోతి): అందమైన చేతి రాత వల్ల పరీక్షల్లో అధిక మార్కులు సాధించడమే కాకుండా విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, క్రమశిక్షణ నేర్పిస్తుందని జగద్గిరిగుట్ట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సుభాష్‌చంద్రబోస్ రెడ్డి అన్నారు. జితేందర్ హ్యాండ్ రైటింగ్ అకాడమీ ఆధ్వర్యంలో జగద్గిరిగుట్టలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో రెండు వారాలుగా నిర్వహిస్తున్న ఉచిత లూసిడ చేతి రాత శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో సుభాష్ చంద్రబోస్ రెడ్డి పాల్గొని విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. శిక్షణలో పాల్గొన్న విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో శిబిరం నిర్వాహకుడు జితేందర్ మల్లయ్య, ఉపాధ్యాయులు సిద్ధు, నరేందర్‌రెడ్డి, త్రివేణి, సునంద, శ్రీదేవి, మధులత పాల్గొన్నారు.